బీఆర్ఎస్ నేత సింగం శ్రీనివాస్ రావుకు అరుదైన గౌరవం

అమీర్ పేట, మే 26 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ విభాగం కార్యవర్గ స భ్యుడు, ఇప్పటివరకు వెయ్యికి పైగా ఉచిత వైద్య పరీక్ష శిబిరాలు నిర్వహించిన నగరానికి చెందిన సింగం శ్రీనివాసరావు .. చత్తీస్‌గఢ్‌లోని ప్రతిష్టాత్మక రవిశంకర్ శుక్ల విశ్వవిద్యాలయం బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యుడిగా నియమితులయ్యారు. సామాజికంగా పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ మ్యాగ్నిస్ డయాగ్నస్టిక్స్ సంస్థ ఆధ్వర్యం లో 1100లకు పైగా ఉచిత వైద్య శిబిరా లు నిర్వహించడంతోపాటు పేదల ఆరోగ్యానికి సంబంధించి ఎంతో విలువైన అ వగాహన శిబిరాలు నిర్వహించినందుకు గుర్తింపుగా పండిట్ రవిశంకర్ శుక్ల విశ్వవిద్యాలయ యాజమాన్యం ప్రతిష్టాత్మక బోర్డు ఆఫ్ స్టడీస్ కమిటీలో సింగం శ్రీనివాసరావుకు స్థానం కల్పించింది. మాజీ సీఎం కేసీఆర్ స్ఫూర్తితో తన వంతుగా చేపట్టిన సామాజిక బాధ్యతలకు గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని, బీఓఎస్ సభ్యుడిగా తన బాధ్యతతో పాటు పేదల ఆరోగ్యానికి అవసరమైన సేవలను మరింతముమ్మరం చేస్తానని ఆయన తెలిపారు.

సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాలి

ఖైరతాబాద్, మే 26 : బంజారాల హక్కుల సాధనే లక్ష్యంగా అఖిల భారత బంజారా సేవా సంఘ్ ముందుకు సాగుతుందని ఆ సంఘం నూతన జాతీయ అధ్యక్షుడు టీసీ రాథోడ్ అన్నారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఉన్న బంజారా యువతను చైతన్యవంతులను చేసి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వారు రాణించేలా కృషి చేస్తానన్నారు. బంజారాల సమస్యల పరిష్కారానికి పాలక ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనాలి..

- జూన్ 2న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఉత్సవాలు
- నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలి
- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపు

బేగంపేట్, మే 26: జూన్ 2న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో 2001లో టీఆర్ఎస్ పార్టీ ఏర్పడిందని తెలిపారు. అనేక పోరాటాల ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, దీంతో ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని వివరించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రిగా కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చేసుకున్నామని, దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని చెప్పారు. అంతటి విశిష్టత గల జూన్ 2న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎంతో ఘనంగా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని అన్నారు.

ఈ సమావేశంలో సనత్ నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లికార్జున్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కొలన్ బాల్ రెడ్డి, గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆకుల హరికృష్ణ, హన్మంతరావు, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేషన్ రాజు, అశోక్ యాదవ్, నామన సంతోశ్‌కుమార్, ప్రవీణ్ రెడ్డి, కిశోర్, నాగులు, లక్ష్మీపతి, రమ ణ, శేఖర్, ఆరీఫ్, శ్రీకాంత్ రెడ్డి, ఖలీల్, కూతు రు నర్సింహ, బలరాం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తలసానికి శుభాకాంక్షలు..

కుటుంబ సమేతంగా ఆస్ట్రేలియా పర్యటనకు బయలుదేరుతున్న మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ యాదవ్‌ను ఆయన నివాసంలో సోమవారం పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా తలసానికి పూలబొకె అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, సమితి నాయకులు, తదితరులు ఉన్నారు. – *సికింద్రాబాద్, మే 26*

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పక్కకు జరపాలి

నేరేడ్‌మెట్, మే 26: ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేసి పక్కకు జరపాలని స్థానిక బీఆర్ఎస్ నేత మేకల రాముయాదవ్ అధికారులను కోరారు. గౌతం నగర్ డివిజ, యాదవ్‌నగర్ పాత పోస్టాఫీస్ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయాలని ఆయన కోరారు. స్పందించిన ఏఈ రవీందర్ సోమవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి.. సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎప్పుడు ఇస్తారు..

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్

చిక్కడపల్లి, మే 26: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రశ్నించింది. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక పథకం అమలుకు నోచుకోలేదని విమర్శించారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు కూడా ఖర్చు పెట్టలేదన్నారు. వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం చిన్నచూపుచూస్తుందని మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీల సమస్యలపై జూన్ 5న జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కనకయ్య,వినోద, నిమ్మల వెంకన్న, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, సహాయ కార్యదర్శులు రాంబాబు, గడ్డం స్వామి, ఆలేటి కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు చంటి, రివూజ, నాగరత్నమ్మ, సుగుణ, వేణు , ఈసం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత..

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, మే 26 : సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ సీఎంఆర్ఎఫ్‌ను అందజేస్తున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం 12 మంది లబ్ధిదారులకు రూ.4,34000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులు వెంటనే మంజూరు చేయాలని అన్నారు. రాంనగర్, ముషీరాబాద్ వివిధ డివిజన్ల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, శంకర్ ముదిరాజ్, నాయకులు సాయి కృష్ణ, దామోదర్ రెడ్డి, దీన్ దయాల్ రెడ్డి, శివ ముదిరాజ్, శ్రీధర్ చారి, రాజశేఖర్ గౌడ్, రాజేశ్, వల్లాల రవి, బల్ల ప్రశాంత్, సంతోష్, వెంకటేశ్, బల్వంత్, మధు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం నిల్వలపై ఆరా..

గోదాంలో బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న డీఎస్ఓ రమేశ్

ముషీరాబాద్, మే 26: అజామాబాద్‌లోని పౌరసరఫరాల శాఖ సర్కిల్ –6 గోదాములను డీఎస్ఓ రమేశ్ సోమవారం సందర్శించారు. మూడు నెలలు రేషన్ బియ్యం ఒకే నెలలో ఇవ్వనుండడంతో బియ్యం నిల్వలపై ఆరా తీశారు. సర్కిల్–4, సర్కిల్ –6 పరిధిలోని రేషన్ షాపులకు సంబంధించి బియ్యం పంపిణీ ఇక్కడి నుంచే జరగనుండడంతో గోదామును పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూడు నెలలకు సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయా, ఇంకా అవసరం పడతాయా.. అని వాకబ్ చేశారు. ఒకటో తారీకు నుంచి రేషన్ షాపులకు బియ్యం తరలింపు, పంపిణీ ఏర్పాట్లపై తగిన సూచనలు చేశారు. ఒకే నెలలో మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం మూడు దఫాలుగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పౌరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్తగా రేషన్‌కార్డు పొందిన వారు సైతం రేషన్ బియ్యం పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఓ దీప్తి, గోదాం ఇన్‌చార్జి కిరణ్ పాల్గొన్నారు.

జేఎన్టీయూ వీసీకి సన్మానం

తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం నాయకులు సోమవారం జేఎన్టీయూ వైస్‌చాన్స్‌లర్ గంగాధర్‌ను కలిసి సన్మానించారు. గంగపుత్రుల జాతి అభివృద్ధి కోసం ఆయనతో చర్చించారు. రానున్న రోజుల్లో తీసుకోవాల్సిన పలు అంశాలపై సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు దేశ బోయిన రఘు, పాకరవి ప్రసాద్, పాక జ్ఞానేశ్వరి, వంగల సుధాకర్, సదానంద్ పాల్గొన్నారు. – *సికింద్రాబాద్, మే 26*

అభివృద్ధి పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి

అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి, మే 26: అభివృద్ధి పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లో పలు పార్కుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సోమవారం జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేశ్‌తో కలిసి ఆమె పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.

పార్కుల అభివృద్ధి కో సం తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. నాయకులు వినయ్ కుమార్, రత్నసాయి చంద్, శ్రీకాంత్, డీఎస్ రెడ్డి, తోనేటి సత్యం, లక్ష్మీనారాయణ, స్థానిక కాలనీ వాసులు జయకుమార్, ప్రకాశ్, శ్యామ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడి చేస్తే అధిక లాభాలు

శామీర్‌పేట, మే 26: పంట మార్పిడితో అనేక లాభాలు ఉన్నాయని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ అనురాధ, డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాలను ఆద్రాస్‌పల్లి, కేశ్వపూర్ గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవసరం మేరకే రసాయన ఎరువులు ఉపయోగించాలని యూరియాను తక్కువుగా వాడి ఖర్చును తగ్గించుకోవాలన్నారు. పంట మార్పిడి కారణంగా రైతాంగానికి ఎన్నో లాభాలని భూసారంతోపాటు చీడపీడల బెడద తగ్గుతుందన్నారు. సాగునీటిని ఆదా చేయాలని, అధికారుల సలహాలు, సూచనల మేరకు సాగు పద్ధతులను పాటించి అధిక దిగుబడులు, లాభాలను గడించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో లక్ష్మణ్‌గౌడ్, కే.రోహిత, రైతు సమితి అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాధవి, లత, బీవోఏలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఐఎంఎ వైస్ చైర్మన్ గా డాక్టర్ కృపాల్ సింగ్

బన్సీలాల్ పేట్, మే 26 : నేషనల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైస్ చైర్మన్ (ఇన్ సర్వీస్ డాక్టర్స్ వింగ్)గా గాంధీ ఆసుపత్రి ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం హెచ్‌వోడీ ప్రొఫెసర్ కృపాల్ సింగ్ నియమితులయ్యారు. ఇటీవల జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సాధారణ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని నామినేట్ చేశారు. నేషనల్ ఐఎంఏ వైస్ చైర్మన్‌గా ఎంపికైన ప్రొఫెసర్ కృపాల్ సింగ్‌ను సోమవారం పలువురు గాంధీ డాక్టర్లు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

జూన్ 3న ఆర్టీసీ వద్ద మిగిలి ఉన్న పార్సిళ్ల వేలం

కాప్రా, మే 26: కుషాయిగూడ ఆర్టీసీ డిపో కార్గో కౌంటర్‌లో వినియోగదారులు నిర్ణీత సమయంలో తీసుకోకపోవడంతో అలాగే ఉండిపోయిన పార్సిళ్లను వేలం వేయనున్నట్టు ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. జూన్ 3వ తేదీన ఉదయం 11 గంటలకు కుషాయిగూడ డిపో వద్ద ఎవరూ తీసుకోకుండా మిగిలిపోయిన పార్సిళ్లను వేలం వేస్తున్నట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వేలంలో పాల్గొనాలని ఆర్టీసీ కుషాయిగూడ డిపో మేనేజర్ కోరారు.

వైద్యురాలి ఇంట్లో చోరీ

వెంగళరావునగర్, మే 26 : అంకిత భావంతో వృత్తిపట్ల నిబద్ధతతో పనిచేసే వైద్యురాలామె. రోగుల పట్ల చేసిన ఉత్తమ సేవలకు గాను ప్రభుత్వం ఇచ్చిన వెండి కప్పు పురస్కారాన్ని దొంగలు అపహరించుకెళ్లారు.ఈ ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్ కాలనీలో నివాసం ఉండే డాక్టర్ ప్రతిభ తన ఇంటికి తాళం వేసి హఫీజ్‌పేట్‌కు వెళ్లారు. ఇంటికి ఉన్న తాళాలు పగులగొట్టి ఉన్నాయని స్థానికులు ఆమెకు ఫోన్ చేసి చెప్పారు. దీంతో ఆమె ఇంటికి చేరుకుని వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ఇంట్లోని సామగ్రి అంతా చిందరవందరగా పడి ఉన్నాయి. తన సేవలకు గుర్తించి 1984లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన వెండి కప్పును కూడా దొంగలు అపహరించుకెళ్లారు.

జేఆర్ఎఫ్, ఎన్ఈటీ విద్యార్థులకు ఇంటర్వ్యూలో

సమాన మార్కులు కేటాయించాలి

ఓయూ విద్యార్థి సంఘాల వినతి

ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఓయూ విద్యార్థి సంఘాలు, రీసర్చ్ స్కాలర్స్, పీహెచ్‌డీ ఆశావాహులు

సికింద్రాబాద్, మే 26: ఓయూ కేటగిరీ–2 అడ్మిషన్లలో జేఆర్ఎఫ్, ఎన్ఈటీ అర్హత పొందిన విద్యార్థులకు ఇంటర్వ్యూలో సమాన మార్కు లు కేటాయించాలని ఓయూ విద్యార్థి సంఘాలు, రీసర్చ్ స్కాలర్స్, పీహెచ్‌డీ ఆశావాహులు కోరారు. ఈ మేరకు సోమవారం వారు.. ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్ రెడ్డిను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. 2025 విద్యా సంవత్సరానికి కేటగిరీ –2 పీహెచ్‌డీ అడ్మిషన్ల కింద నోటిఫికేషన్‌లో జేఆర్ఎఫ్, ఎన్ఈటీ అర్హత పొందిన విద్యార్థులకు కేటాయించిన మార్కుల వెయిటేజీలో ఉన్న అసమానతను సరిచేయాలని అన్నా రు. విశ్వ విద్యాలయం జారీ చేసిన ఇటీవలి నోటిఫికేషన్‌లో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్ఎఫ్) ఉన్న అభ్యర్థులకు 15 మార్కులు కేటాయించగా, జాతీయ అర్హత పరీక్ష (ఎన్ఈటీ)లో అర్హత సాధించిన వారికి విద్యా నైపుణ్య ప్రమాణం కింద 10 మార్కులు మాత్రమే కేటాయించబడ్డాయి. ఈ వ్యత్యాసం సమాన అవకాశాలు , సహజ న్యా యం యొక్క సూత్రాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. ఈ వ్యత్యాసం సమాన అవకాశాలు, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని వారు తెలిపారు . 2022–23 విద్యా సంవత్సరంలో, జేఆర్ఎఫ్, ఎన్ఈ టీ హోల్డర్లు ఇద్దరికీ విద్యా ప్రమాణం కింద సమాన మార్కులు (15) కేటాయించారని అన్నారు. ఇటీవలిమార్పు ఎన్ఈటీ, ఎస్‌సీటీ హోల్డర్లకు అదనపు అడ్డంకిని విధిస్తుందని, వారు కేటగిరీ– 2 కింద మాత్రమే అర్హులని, ఇప్పుడు అసమాన మార్కుల విధానం కారణంగా మరింత ప్రతికూలతను ఎదుర్కొంటున్నారని అన్నారు. కావున కేటగిరీ 2లో జేఆర్ఎఫ్, ఎన్ఏటీ అర్హత పొందిన విద్యార్థులు ఇద్దరికి సమాన మార్కులు కేటాయించి అడ్మిషన్ ప్రక్రియలో విద్యార్థులందరికీ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు లెనిన్, కార్యదర్శి నెల్లి సత్య, ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షుడు కలకోటి ఉదయ్ కుమార్, విద్యార్థి నాయకులు అశ్వన్, అనంత్, కృష్ణ మధు, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలు.. ఎంతో మేలు

వ్యవసాయ యూనివర్సిటీ, మే 26: ఉద్యాన పంటలతో రైతులకు ఎంతో మేలు అని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. సోమవారం జాతీయ సేవా పథకంలో భాగంగా మొయినాబాద్ మండల పరిధిలో ఆమదాపూర్ , కసింబౌలి శంషాబాద్ మండలంలోని గొల్లపల్లి, చిన్న గోల్కొండ, గ్రామాలలో పలువురు రైతులను కలిశారు. ఈ సందర్భంగా గ్రామ స్పెషల్ ఆఫీసర్స్,ఉద్యాన కళాశాల ఓ.ఎస్.ఏ డాక్టర్ కళాధర్ బాబు మాట్లాడుతూ,రైతులకు పంట మార్పిడి, విలువ ఆధారిత ఉత్పత్తులు , సమగ్ర సస్యరక్షణ గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు విద్యార్థి దశలోనే సేవాగుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

గాంధీనగర్ ఏసీపీ యాదగిరి

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ యాదగిరి

కవాడిగూడ, మే 26 : సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరా ల అదుపునకు ప్రజలకు, పోలీసులకు మధ్యన మైత్రి కమిటీ సభ్యులు వారధిగా నిలవాలని గాంధీనగర్ సబ్‌డివిజన్ ఏసీపీ యాదగిరి అన్నా రు. గాంధీనగర్ సబ్‌డివిజన్ పరిధిలోని కవాడిగూడ డివిజన్ బండమైసమ్మనగర్ కమ్యూనిటీహాల్‌లో సోమవారం మైత్రి, పీస్ కమిటీ సభ్యు ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ మాట్లాడుతూ ..సబ్‌డివిజన్ పరిధిలోని దోమలగూడ, గాంధీనగర్, లేక్‌పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ఎటువంటి ఘటనలు జరిగినా మైత్రి, పీస్ కమిటీ సభ్యులు వెంటనే సమాచారం అందించాలని సూచించా రు. బోనాలు, గణేశ్ నవరాత్రి మహోత్సవాలు, రంజాన్ తదితర పం డుగల సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కుల, మత, రాజకీయాలకు అతీతంగా అందరూ కృషి చేయాలని చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరించినా వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో దోమలగూడ, గాంధీనగర్, లేక్ పోలీస్ స్టేషన్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు దొంతి రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బోస్ కిరణ్, చిట్టి, ఎస్ఐలు నర్సింహ, హరీశ్, పూజారి తిరుపతి, ఏఎస్ఐలు, సిబ్బంది, తదితర మైత్రి, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో రేపు మెగా జాబ్ మేళా

ఘట్‌కేసర్, మే 26: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకుగాను ఈనెల 28వ తేదీన మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఐఐటీఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఐఐటీఎం డిగ్రీ కళాశాలలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 28న తమ కళాశాలలో నిర్మాన్ ఆర్గనైజేషన్ సహకారంతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ జాబ్‌మేళాలో 5కి పైగా ప్రముఖ ఫార్మా, నాన్ ఐటీ, బ్యాంకింగ్, ఇతర పరిశ్రమలు పాల్గొననున్నట్లు చెప్పారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొనేవారు 18నుంచి 28 ఏండ్ల వయసు కలిగిన యువతీయువకులు అర్హులని, హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటాతోపాటు స్టడీ సర్టిఫికెట్లు ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ తదితర విద్యార్హత సర్టిఫికెట్లు కలిగి ఉండాలని తెలిపారు. ఈ జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీయువకులు వినియోగించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పద్మా రెడ్డి, బాబుల్ రెడ్డి పాల్గొన్నారు.

అల్వాల్‌లోని ప్రభుత్వ ఐటీఐలో..

మేడ్చల్ కలెక్టరేట్, మే 28:జిల్లా ఉపాధి కల్పనా అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 28న అల్వాల్‌లోని ప్రభుత్వ ఐటీఐలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు ఉపాధి కల్పన అధికారి రాధిక ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు మేళా జరుగుతుందన్నారు. అపోలో ఫార్మాసీ ప్రతినిధులు 100 ఖాళీలను భర్తీ చేసుకునేందుకు ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని తెలిపారు. డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన వారు జాబ్‌మేళాలో పాల్గొనడానికి అర్హులన్నారు. ఈ అవకాశాన్ని అర్హత ఉన్న నిరుద్యోగులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

ప్రజావాణికి 76 దరఖాస్తులు

మేడ్చల్ కలెక్టరేట్, మే 26: ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 76 ఫిర్యాదులు వచ్చాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన అర్జీలను డీఆర్‌వో హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి స్వీకరించారు. ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం ప్రజావాణిని నిర్వహిస్తున్నామని తెలిపారు.